నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
03.
21 ఆగస్టు 2024
పేజీలు 8

**శృతి వోరా**

స్లొవేనియాలోని లిపికా వేదికగా జూన్ 7 నుంచి 9 వరకు జరిగిన గ్రాండ్ ప్రి ఈవెంట్ భారత ఈక్వెస్ట్రియన్ (గుర్రపు స్వారీ) శృతి వోరా చాంపియన్‌గా నిలిచింది. ఆమె మాగ్ననిమస్ (గుర్రం పేరు)తో సీడీఐ-3 విభాగంలో 67.761 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఈ క్రీడలో త్రీ స్టార్ గ్రాండ్ ప్రి గెలిచిన తొలి ఈక్వెస్ట్రియన్‌గా శృతి రికార్డులకెక్కింది.

# nirf భవిత విధాత

### ఎన్ఐఆర్ఎఫ్ అంటే..

- ఎంహెచ్ఆర్‌డీ ఆమోదించిన నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేం వర్క్ (NIRF)ను 2015, సెప్టెంబర్ 29న హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ మంత్రి ప్రారంభించారు.
- దేశ వ్యాప్తంగా ఉన్న ఇన్‌స్టిట్యూషన్స్‌కు కొన్ని ప్రమాణాల ఆధారంగా ర్యాంకులు కేటాయిస్తుంది ఎన్ఐఆర్ఎఫ్.

### ర్యాంకింగ్ ఇలా..

- విద్యాసంస్థలకు సంబంధించి ముఖ్యంగా బోధనా పద్ధతులు, లెర్నింగ్, సౌకర్యాలు, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీసెస్, గ్రాడ్యుయేషన్ అవుట్‌కమ్స్ వంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని, క్షుణ్ణంగా పరిశీలించిన విషయాలను ఎంహెచ్ఆర్‌డీ నియమించిన కోర్ కమిటీ నివేదిక తయారు చేస్తుంది. కోర్ కమిటీ నుంచి వచ్చిన ప్రతి సలహా సూచనలను బోర్డ్ పరిశీలించిన తర్వాత ర్యాంకులు ఇస్తారు.
- ఈ ప్రమాణాలతో మొదటిసారి 2016, ఏప్రిల్ 4న ఇండియా ర్యాంకింగ్స్- 2016 పేరుతో విడుదల చేశారు.
- ఇండియా ర్యాంకింగ్స్- 2017లో కొన్ని ప్రమాణాలకు స్వల్ప ప్రధాన మార్పులను జోడించారు.

### పారామీటర్స్

**టీచింగ్, లెర్నింగ్, రిసోర్సెస్ (టీఎల్ఆర్)**

- డాక్టరేట్ విద్యార్థులతో కలిపి మొత్తం విద్యార్థుల సంఖ్య (ఎస్ ఎస్)
- పర్మనెంట్ ఫ్యాకల్టీతో కలిపి ఫ్యాకల్టీ-స్టూడెంట్ నిష్పత్తి (ఎఫ్ఎస్ఆర్)
- ఉపాధ్యాయ వృత్తిలో అపార అనుభవం, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత ఉన్న ఫ్యాకల్టీ (ఎఫ్‌క్యూఈ)
- ఆర్థిక వనరులు, వాటి వినియోగం (ఎఫ్ఆర్‌యూ-ఫైనాన్షియల్ రిసోర్సెస్ అండ్ దెయిర్ యుటిలైజేషన్)

**రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్ (ఆర్‌పీ)**

- మొత్తం పబ్లికేషన్స్
- మొత్తం క్వాలిటీ ఆఫ్ ప్రొడక్షన్స్
- ఐపీఆర్, పేటెంట్స్: ప్రచురించినవి, ఆమోదించినవి
- ప్రాజెక్ట్స్, ప్రొఫెషనల్ ప్రాక్టీస్‌ల ఫుట్‌ప్రింట్స్

**గ్రాడ్యుయేషన్ అవుట్‌కమ్స్ (జీవో)**


- మొత్తం యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్
- మొత్తం పీహెచ్‌డీ ఉత్తీర్ణులైన విద్యార్థులు

**అవుట్‌రీచ్ అండ్ ఇంక్లూజివిటీ (వోఐ)**

- ఇతర రాష్ట్రాలు, విదేశీ విద్యార్థుల శాతం
- మహిళల శాతం
- ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన విద్యార్థులు
- దివ్యాంగులకు సౌకర్యాలు
- పర్సెప్షన్ ర్యాంకింగ్ (పీఆర్)

**పీర్ పర్సెప్షన్ (పీపీ)**

- అకడమిక్ పీర్స్, ఎంప్లాయర్స్




**ఇండియా ర్యాంకింగ్ విధానం ఇలా..**

### ఇండియా ర్యాంకింగ్స్- 2024



**టాప్-3 ఓపెన్ యూనివర్సిటీస్**

1. ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ, న్యూఢిల్లీలో
2. నేతాజీ సుభాష్ ఓపెన్ యూనివర్సిటీ, కోల్‌కతా
3. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, అహ్మదాబాద్

**టాప్ 3 స్కిల్ యూనివర్సిటీస్**

1. మహారాష్ట్రలోని సింబయాసిస్ స్కిల్స్ అండ్ ప్రొఫెషనల్ యూనివర్సిటీ, పుణె
2. హర్యానాలోని శ్రీవిశ్వకర్మ స్కిల్ యూనివర్సిటీ, పాల్వాల్
3. రాజస్థాన్‌లోని భారతీయ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ, జైపూర్

**రీసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో టాప్-10**

1. ఐఐఎస్సీ, బెంగళూరు
2. ఐఐటీ, చెన్నై
3. ఐఐటీ, ఢిల్లీ
4. ఐఐటీ, బాంబే
5. ఐఐటీ, ఖరగ్‌పూర్
6. బార్క్, ముంబై
7. ఐఐటీ, కాన్పూర్
8. ఎయిమ్స్, న్యూఢిల్లీ
9. ఐఐటీ, రూర్కీ
10. ఐఐటీ, గువాహటి

**ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో టాప్ 10**

1. ఐఐటీ, మద్రాస్
2. ఐఐటీ, ఢిల్లీ
3. ఐఐటీ, ముంబై
4. ఐఐటీ, కాన్పూర్
5. ఐఐటీ, ఖరగ్‌పూర్
6. ఐఐటీ, రూర్కీ
7. ఐఐటీ, గువాహటి
8. ఐఐటీ, హైదరాబాద్
9. నిట్, తిరుచిరాపల్లి
10. ఐఐటీ, (బీహెచ్‌యూ), వారణాసి

**ఫార్మసీలో టాప్-10**

1. ఢిల్లీలోని జామియా హందర్డ్
2. నైపర్, హైదరాబాద్
3. బిట్స్-పిలానీ
4. జేఎస్ఎస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ఊటీ
5. ఐసీటీ, ముంబై
6. జేఎస్ఎస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, మైసూర్
7. పంజాబ్ యూనివర్సిటీ, చండీగఢ్
8. మణిపాల్ కాలేజ్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్, మణిపాల్
9. నైపర్, మొహాలీ
10. ఎస్వీకేఎం నర్సీ మోంజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, ముంబై

### ర్యాంకింగ్స్‌పై నిపుణుల అభిప్రాయం

- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ చూస్తే సాధారణంగా విద్యాసంస్థలపై కొంచెం అవగాహన ఉన్నవారికి ఆశ్చర్యం కలిగిస్తుందనడంలో సందేహం లేదు. దీనికి కారణం ర్యాంకింగ్స్ కోసం తీసుకొను పారామీటర్స్‌లో ఉన్న లొసుగులను ఉపయోగించుకుని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు మంచి ర్యాంకింగ్స్‌ను పొందుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ముఖ్యంగా పారామీటర్లలో ఉన్న రీసెర్చ్ పేపర్లు, జర్నల్స్ విషయంలో, పర్సెప్షన్, ప్లేస్‌మెంట్స్ తదితర అంశాలలో లొసుగులు ఉన్నాయి.
- కొన్ని ప్రైవేట్ సంస్థలు విదేశీ ప్రొఫెసర్ల జర్నల్స్ తమ సంస్థ కోటాలోకి వేసుకోవడం, లేదా అక్కడ ప్రచురించిన ఆయా జర్నల్స్‌లో ఇక్కడి ఫ్యాకల్టీలను కో ఆథర్స్‌గా చూపించడం వంటి వాటితో ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానానికి వెళ్లడం గమనార్హం
- వీటిని భవిష్యత్తులో సరిచేయడానికి కేంద్రం చర్యలు ప్రారంభించినట్లు తెలుస్తుంది.

**కొసమెరుపు**

- ఈసారి ర్యాంకింగ్స్ విషయంలో విట్ 11వ స్థానంలో, బిట్స్ 20వ స్థానంలో ఉండటం ఆశ్చర్యం కలిగిస్తుంది. అదే విధంగా హైదరాబాద్‌లోని ఐఐఐటీ 51వ స్థానంలో ఉండగా, ఎల్‌పీయూ 50వ స్థానంలో ఉంది. పెద్దగా ఎవరికీ తెలియని గ్రాఫిక్ ఎరా యూనివర్సిటీ 52వ స్థానంలో ఉండటం మరింత ఆశ్చర్యం కలిగిస్తుంది.
- దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు కూడా ర్యాంకింగ్స్ విషయంలో వెనుకబడటం విద్యావేత్తలను విస్మయానికి గురిచేసింది.
- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌తో ప్రవేశాలు తీసుకోవడం సరైనది కాదు అనేది విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలి.

✍ అవసరాల వేంకట సాయి ఈశ్వర్

### సందేహాలు - సమాధానాలు

**అక్రెడిటేషన్ Vs ర్యాంకింగ్**

- **అక్రెడిటేషన్:** ఇన్‌స్టిట్యూషన్స్‌కు సంబంధించిన 5 ఏళ్ల సమగ్ర సమాచారం (కరిక్యులమ్)
- **ర్యాంకింగ్:** ప్రతి ఏటా మారుతూ ఉండే సమాచారం
- అక్రెడిటేషన్ యదార్థ గ్రేడ్‌ను తెలియజేస్తే, ర్యాంకింగ్ అనేది పలు సంస్థల అమరికకు సంబంధించింది.

**అక్రెడిటేషన్ ఉన్న సంస్థలకు ర్యాంకింగ్ కూడా తప్పనిసరా?**

- అక్రెడిటేషన్ అనేది 5 ఏళ్లకు ఒకసారి మాత్రమే జరిగేది. ఒక్కోసారి పనితీరు సరిగాలేకపోతే అక్రెడిటేషన్ పొందినప్పటికీ కొన్ని ఇన్‌స్టిట్యూషన్‌లు వాటి టాప్ స్థానాలను కోల్పోయి దిగువకు పడిపోతాయి.
- ప్రతి సంవత్సరం చివరిలో ఇన్‌స్టిట్యూట్ పనితీరును మెరుగుపడుతోందా? లేదా? అని స్టేక్ హోల్డర్స్ గమనిస్తారు
- ర్యాంకింగ్ అంటే ఇన్‌స్టిట్యూషన్స్ గత సంవత్సరంలో వాటి పనితీరు, పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని సంబంధిత దేశానికి, స్టేక్‌హోల్డర్స్‌కు ఇచ్చే ఒక యాన్యువల్ రిపోర్ట్ కార్డ్.
- ర్యాంకింగ్ అనేది అందరికీ ఇచ్చేదే కానీ అక్రెడిటేషన్ కొన్ని ఇన్‌స్టిట్యూషన్స్ మాత్రమే పొందుతాయి.
- అందుకే అంతర్జాతీయంగా అక్రెడిటేషన్, ర్యాంకింగ్ రెండూ ఉంటాయి.

**తక్కువ అక్రెడిటేషన్ గ్రేడ్ ఉన్న ఇన్‌స్టిట్యూట్‌కు మంచి ర్యాంక్ లేదా మంచి అక్రెడిటేషన్ గ్రేడ్ ఉన్న ఇన్‌స్టిట్యూషన్ తక్కువ ర్యాంక్ పొందే అవకాశం ఉందా?**

- అవకాశం లేకపోలేదు ఎందుకంటే అక్రెడిటేషన్ పొందిన తర్వాత ఇన్‌స్టిట్యూషన్స్ మెరుగుపడవచ్చు లేదా పనితీరులో మార్పుతో వాటి స్థానం నుంచి దిగువకు చేరవచ్చు.
- ర్యాంకింగ్ అనేది పూర్తిగా వార్షిక పనితీరుపై ఆధారపడి ఉంటుంది.
- అందుకే మంచి అక్రెడిటేషన్ గ్రేడ్ ఉన్న ఇన్‌స్టిట్యూషన్ తక్కువ ర్యాంక్/ తక్కువ అక్రెడిటేషన్ గ్రేడ్ ఉన్న ఇన్‌స్టిట్యూట్‌కు మంచి ర్యాంక్ వచ్చే అవకాశం ఉంది.

**ర్యాంకింగ్‌కు ఉపయోగించే డేటా సరైనదేనా?**

- ఇన్‌స్టిట్యూషన్స్ వారు ఇచ్చిన డేటా సరైనదేనని సర్టిఫై చేసి ఇచ్చినప్పటికీ, డేటా వ్యాలిడేషన్స్‌తో సరిచూసుకున్నాకే నిర్ధారణకు వస్తారు.
- ఉదాహరణకు ఇన్‌స్టిట్యూషన్ వార్షిక రుసుము (ఫీజు) రూ. 10 లక్షలు కాగా సంబంధిత సంస్థ వారి విద్యార్థుల్లో 80 శాతం ఆర్థికంగా వెనుకబడిన వర్గానికి చెందినవారిగా చూపిస్తే అసమానతలను ఎన్ఐఆర్ఎఫ్ తప్పక సరిచేస్తుంది.

**(Overall) టాప్ 100లో.. టాప్-10**

| Name | City | State | Rank |
|---|---|---|---|
| Indian Institute of Technology | Chennai | TamilNadu | 1 |
| Indian Institute of Science, | Bengaluru | Karnataka | 2 |
| Indian Institute of Technology | Mumbai | Maharashtra | 3 |
| Indian Institute of Technology | NewDelhi | Delhi | 4 |
| Indian Institute of Technology | Kanpur | UttarPradesh | 5 |
| Indian Institute of Technology | Kharagpur | WestBengal | 6 |
| All India Institute of Medical Sciences | NewDelhi | Delhi | 7 |
| Indian Institute of Technology | Roorkee | Uttarakhand | 8 |
| Indian Institute of Technology | Guwahati | Assam | 9 |
| Jawaharlal Nehru University | Delhi | Delhi | 10 |

**టాప్ 100 యూనివర్సిటీలలో.. టాప్-10**

| Name | City | State | Rank |
|---|---|---|---|
| Indian Institute of Science | Bengaluru | Karnataka | 1 |
| Jawaharlal Nehru University | New Delhi | Delhi | 2 |
| Jamia Millia Islamia | New Delhi | Delhi | 3 |
| Manipal Academy of Higher Education | Manipal | Karnataka | 4 |
| Banaras Hindu University | Varanasi | Uttar Pradesh | 5 |
| University of Delhi | Delhi | Delhi | 6 |
| Amrita Vishwa Vidyapeetham | Coimbatore | Tamil Nadu | 7 |
| Aligarh Muslim University | Aligarh | Uttar Pradesh | 8 |
| Jadavpur University | Kolkata | West Bengal | 9 |
| Vellore Institute of Technology | Vellore | Tamil Nadu | 10 |